ప్రజాశక్తి
శనివారం 16 ఆగస్టు 2025
5
శ్రీ సత్యసాయి





79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న మంత్రి సవిత, కలెక్టర్ టిఎస్‌చేతన్ ఇతర అధికారులు

అగ్రగామిగా నిలుపుదాం

- జిల్లా అభివృద్ధికి సమన్వయంతో ముందుకెళ్దాం
- సంక్షేమం.. అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పాలన
- రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత
- పోలీసు పరేడ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ అధికారులకు అవార్డులు

కూటమి ప్రభుత్వ పాలనలో సత్యసాయి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి, సంక్షేమ పాలను ప్రజలకు అందించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్ శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా శ్రీసాయిహిల్ పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ టిఎస్.చేతన్, ఎస్పీ వి.రత్నతో కలిసి మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేశారు. సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఉద్యోగ బాధ్యతల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, జిల్లాలో వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టిన, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మంత్రి తన సందేశం ద్వారా తెలియజేశారు.



ప్రసంగిస్తున్న మంత్రి సవిత



మంత్రికి నమస్కారం చేస్తున్న పోలీసు జాగిలం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్, పుట్టపర్తి రూరల్

రాబోవు ఐదు సంవత్సరాలకు జిల్లా విజన్ ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ప్రతి సంవత్సరం 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న రూ.44,059 కోట్ల నుంచి రూ.97,316 కోట్ల వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించి అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర దిశగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పది సూత్రాలు అమలు పరిచే విధంగా కార్యాచరణ చేపట్టారన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరంగా అందించేందుకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా సెల్‌ఫోన్ ద్వారా ఇంట్లోంచే 700కుపైగా పౌర సేవలు వినియోగించే ఏర్పాటును ప్రభుత్వం చేసిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతి నెలా 1వ తేదీ క్రమం తప్పకుండా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులను అర్హుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎన్‌ఆర్‌జిఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, గోకులం నిర్మాణాల కింద అర్హులకు సాయం అందిస్తున్నామన్నారు. ఖరీఫ్‌లో రైతన్నలు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించే విధంగా రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖల ద్వారా రైతు సంక్షేమానికి 19,650 మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల 30 గోదాములు ఎనిమిది శీతల గిడ్డంగులు ఉన్నాయని తెలిపారు. 2025- 26 సంవత్సరానికి గాను జిల్లాలో 13వేల హెక్టార్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇప్పటివరకు 51 మంది రైతులకు పరికరాలను అందించామన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.249.60 కోట్లను 1,92,000 మంది తల్లుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. యువతలో నైపుణ్య అభివృద్ధి పెంచే విధంగా జిల్లాలో 13 ఉపాధి నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 46 ప్రీ మెట్రిక్ వసతి గృహాలలో 3,890 మంది, 13 కళాశాల వసతి గృహాల్లో 903 మంది విద్యార్థులు ఉచితంగా నాణ్యమైన విద్యను పొందుతున్నారని తెలిపారు. మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం వెయ్యి 114 యూనిట్లకు 8.81 కోట్ల సబ్సిడీ రుణాలు అందించేందుకు లక్ష్యంగా నిర్ణయించుకుని అర్హులైన వారికి రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారులు (బి.కొత్తపల్లి-గోరంట్ల -) 90 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.1648.68 కోట్ల అంచనా వ్యయం పనులు సాగుతున్నాయన్నారు. కదిరి బైపాస్ 12.578 కిలోమీటర్లు పొడవుతో రూ.220.66 కోట్ల వ్యయంతో కపులేపల్లి వద్ద నాలుగు వరుసల రైల్వే ఓవర్ బ్రిడ్జి 1.23 కిలోమీటర్ల పొడవుతో 60.38 కోట్ల అంచనా వ్యయంతో పనులు సాగుతున్నాయని తెలిపారు. శ్రీ సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా జిల్లాలో 14 పర్యాటక ప్రాజెక్టులకు రూ.29కోట్ల విలువైన ప్రాజెక్టుల నివేదిక సమర్పించామని, ఇప్పటికే 31 ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని తెలిపారు. వంద కోట్ల వ్యయంతో లేపాక్షి ప్రాంతంలో మౌలిక వసతుల ప్రణాళిక, రూపొందించామన్నారు. పుట్టపర్తి, పెనుగొండ, లేపాక్షి, మడకశిర, హేమావతి, రత్నగిరిని కలుపుతూ ఒక టెంపుల్ టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేశామన్నారు. కదిరి తిమ్మమ్మ మర్రిమాను యోగివేమన మెమోరియల్ కలుపుతూ మరొక టెంపుల్ టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి సవిత

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..ఆకట్టుకున్న శకటాలు..!

స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో వివిధ పాఠశాలల బాల బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ధర్మవరం జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వందేమాతరం గీతానికి దేశభక్తి ఉట్టిపడే విధంగా నత్యాలు చేశారు. కదిరి గిరిజన పాఠశాల నుంచి విద్యార్థులు గిరిజన నృత్యాలతో అలరించారు. జగరాజుపల్లి కేజీబీవీ విద్యార్థులు పారే గోదావరి నత్యాలతో ప్రకృతి అందాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. గోరంట్ల గిరిజన పాఠశాల విద్యార్థులు గిరిజన నత్యాలు ప్రదర్శించారు. బుక్కపట్నం డైట్ కాలేజీ విద్యార్థులు నింగి వంగి నేలపొంగి పాటకు నృత్యం చేస్తూ జాతీయ పతాకాన్ని ప్రదర్శించి అలరించారు.

ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాలు

జిల్లాలోని ఆయా శాఖలు చేసిన, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలుపుతూ ప్రత్యేకంగా అలంకరించిన వాహన శకటాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇందులో మొదటి బహుమతి వ్యవసాయ శాఖ, రెండవ బహుమతి అన్న క్యాంటీన్ శకటాలు అందుకున్నాయి. పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రదర్శనలో మొదటి బహుమతి ఐసిడిఎస్, రెండవ బహుమతి అటవీ, మూడో బహుమతి పశుసంవర్ధక శాఖలు అందుకున్నాయి. ఈ శాఖల అధికారులకు మంత్రి సవిత బహుమతులను అందజేశారు.



సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

రాష్ట్ర హాకీ జట్టుకు ధర్మవరం క్రీడాకారులు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుండి 22వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం జలంధర్ లో జరుగుతున్న 15వ జాతీయస్థాయి జూనియర్ హాకీ పోటీలలో పాల్గొనబోయే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ శ్రీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి సూర్యప్రకాష్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ నెలలో ధర్మవరంలో జరిగిన 15వ రాష్ట్రస్థాయి జూనియర్ హాకీ పోటీలలో శ్రీ సత్య సాయి జిల్లా హాకీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన షేక్ మహబూబ్ బాషా, వనం నవీన్ కుమార్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన ట్లు చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు కోచ్ గా సత్యసాయి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ హాకీ కోచ్, ధర్మవరానికి చెందిన ఎస్. హస్సేన్ వ్యవహ రిస్తున్నారు.. ఎంపికైన క్రీడాకారులను హాకీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ బి.సూర్యప్రకాష్, సత్యసాయిజిల్లా అధ్యక్షులు బివి. శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్,వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర,ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్,చందు, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, అమునుద్దీన్, కిరణ్ అభినందించారు.



రాష్ట్ర హాకీ జట్టుకు ఎంపికైన షేక్ మహబూబ్ బాషా, వనం నవీన్ కుమార్

కలుషితాహారం తిని విద్యార్థులకు అస్వస్థత

మలుగూరు అంబేద్కర్ గురుకులంలో ఘటన

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం రూరల్ మండల పరిధిలోని మలుగూరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం ఉదయం అల్పాహారం తిన్న పదిమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ఇడ్లీ, కిచిడి, చట్నీ తిన్న విద్యార్థులు గంటలోపే వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అస్వస్థతకు గురైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది 108 సహాయంతో చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న హిందూపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఈ సందర్భంగా దీపికా మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు సరైన భోజనం, తాగడానికి శుద్ధమైన నీటిని అందించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి తదితరులు అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులతో వివరాలు తెలుసుకుంటున్న నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దీపిక, నాయకులు



స్త్రీశక్తి పథకం ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్

మహిళకు తోడుగా కూటమి పాలన

- బిసి సంక్షేమ శాఖమంత్రి ఎస్.సవిత
- పుట్టపర్తిలో స్త్రీశక్తి పథకం ప్రారంభం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగమైన స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నామని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. సూపర్-6లో భాగంగా మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణించే స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం పుట్టపర్తి ఆర్టీసీ డిపో వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ టిఎస్.చేతన్, డిపిటిఒ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఐదు రకాల బస్సుల్లో ప్రయాణించవచ్చన్నారు. ఆధార, ఓటర్, రేషన్ కార్డ్ గుర్తింపు కార్డులను ఆర్టీసీ సిబ్బందికి చూపించి ప్రయాణించవచ్చన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి మంత్రి జెండా ఊపి రెండు బస్సులను లాంఛనంగా ప్రారంభించారు. మహిళలతో కలిసి కొత్తచెరువు వరకు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిపో మేనేజర్ ఇనయతుల్లా, ఎస్‌టిఐ హరిత, పార్థసారథి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, టిడిపి నాయకులు శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, చింతా దామోదర్, గుట్లపల్లి గంగాధర్ పాల్గొన్నారు.

గోరంట్లలో రోడ్డు విస్తరణకు కొలతలు

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలోని గాంధీ విగ్రహం నుంచి గంగంపల్లికి వెళ్లే రోడ్డును వెడల్పు చేయడానికి శుక్రవారం పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు కొలతలు వేశారు. సర్పంచి సరోజనాగేనాయక్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి మాట్లాడుతూ స్థానిక గాంధీ విగ్రహం నుంచి టిటిడి కళ్యాణ మండపం వరకూ గంగంపల్లికి వెళ్లడానికి 40 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ పనులు చేయడానికి కొలతలు వేశామన్నారు. ఈ రోడ్డు ఇరుకుగా ఉండడంతో త్వరలోనే రోడ్డు పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పచ్చ అశోక్, ఉత్తమ్‌రెడ్డి, అజంతుల్లా, జయరాం, వేణు, నిమ్మల శ్రీధర్, శ్రీనివాసులు, సురేష, రాజారెడ్డి, పాల్గొన్నారు.



గంగంపల్లి రోడ్డులో కొలతలు వేస్తున్న కూటమి నాయకులు పంచాయతీ అధికారులు

నూతన భవన నిర్మాణానికి సహకరించండి

ఎమ్మెల్యే బాలకృష్ణకు న్యాయవాదుల విన్నపం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురంలో నూతన న్యాయస్థాన భవన సముదాయ నిర్మాణానికి సహకరించాలని స్థానిక న్యాయవాదులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కోరారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు శివశంకర్, సుదర్శన్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బాలకృష్ణ స్థానిక బార అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరప్ప, రామచంద్రప్ప ఎమ్మెల్యేను స్వాగతించారు. ఇందులో భాగంగా న్యాయవాది సుదర్శన్ స్థానికంగా న్యాయస్థానానికి అవసరమైన భవన సముదాయాలు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఇప్పటికే హిందూపురంలో అదనపు జిల్లా కోర్టును మాజీ సిఎం ఎన్టీ ఆర్ ఏర్పాటు చేయించారని, ప్రస్తుతం తమ హయాంలో జిల్లా కోర్టు ఏర్పాటు చేయించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం న్యాయస్థాన భవన సముదాయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన భవన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య ఇప్పటికే రూ. 30 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుపగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా న్యాయవాదులకు ఇంటి పట్టాలు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. శిథిలావస్థకు చేరుకున్న న్యాయస్థాన భవన సముదాయాలకు ప్రత్యామ్నాయంగా పశుసంవర్ధక భవన సముదాయంలో న్యాయస్థానాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం పట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బాలకృష్ణకు లేపాక్షి ఆలయ జ్ఞాపిక ఇస్తున్న న్యాయవాదులు

విద్యార్థులకు త్వరలోనే స్కూల్ డైరీలు ఇస్తాం : మంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

నియోజకవర్గ వ్యాప్తంగా జడ్పీ హైస్కూళ్లలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 10వేల స్కూల్ డైరీలు ఇస్తామని మంత్రి సవిత తెలిపారు. ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ డైరీలను శుక్రవారం మంత్రి పట్టణంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. త్వరలో విద్యా ర్థులకు ఈ డైరీలను పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు అందించే స్కూల్ డైరీలను ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత, టిడిపి నాయకులు

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మడకశిర టౌన్

క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకున్నప్పుడే క్రీడల్లో మరింతగా రాణిస్తారని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మడకశిర అభిమన్యు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఎంఎస్ఆర్-జిటిఎస్ లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజు, గుండుమల తిప్పే స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి ముందుగా క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి త్వరలోనే రాష్ట్రస్థాయి లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. ఫైనల్ పోటీలో హిందూపురం, పెనుకొండ కిమాల్ జట్లు తలపడగా హిందూపురం విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హిందూపురం జట్టు 19.5 ఓవర్లలో 185 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కిమాల్ జట్టు 17.2 ఓవర్లలో ఆల్ అవుట్ అయింది. ముఖ్యఅతిథులు హిందూపురం జట్టుకు రూ. 15వేలు ట్రోఫీ, పెనుకొండ కిమాల్ జట్టుకు రూ. 10వేలు, ట్రోఫీలను అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు అభిమన్యు యూత్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్రను వారు అభినందించారు.



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, గుండుమల

ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకం

ప్రజాశక్తి - హిందూపురం

మున్సిపల్ పరిధిలోని 37వ వార్డు బాలికల పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు, టిడిపి నాయకులు బండారు బాలాజీ నగదు పారితోషికాలు అందజేశారు. పదో తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన 29 మంది విద్యార్థులకు బండారు బాలాజీ సొంత నిధులతో పారితోషికం అందజేశారు. పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 2500, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ. 2 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ. 1500, మిగతా విద్యార్థులకు రూ. వెయ్యి చొప్పున అందజేశారు. నగదు పారితోషికంతో పాటు విద్యార్థులకు షీల్డ్ అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కౌన్సిలర్ మహాలక్ష్మి నాగేంద్ర, 23వ బూత్ కన్వీనర్ నీలూరి ఆంజనేయులు, 24 బూత్ కన్వీనర్ రవికుమార్, 25 బూత్ కన్వీనర్ బండి కొండప్ప, టిడిపి నాయకులు నాగరాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.



పారితోషికం, షీల్డ్ అందుకున్న విద్యార్థులు

అవార్డు గ్రహీతలకు అభినందనలు



పోలీసు అధికారికి అవార్డు అందజేస్తున్న మంత్రి సవిత



అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో జిల్లా స్థాయి అధికారులతో పాటు క్రింది స్థాయి ఉద్యోగులు అవార్డులు దక్కించుకున్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పేరేడ్ మైదానంలో జిల్లాస్థాయి అధికారులు 31 మంది, క్రింది స్థాయి ఉద్యోగులు 251 మంది మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో జిల్లా అధికారులు సిరికల్చర్ శాఖ జేడి శోభారాణి, భూగర్భ జల శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఒ ఫిరోజ్ బేగం, మెప్మా పీడీ పద్మావతి, ఐసిడిఎస్ పీడీ కె.ప్రమీల, ఆర్ అండ్ బి శాఖ ఈ ఈ సంజీవయ్య, విద్యుత్ శాఖ ఎస్ ఇ సంపత్ కుమార్, క్రీడా శాఖ జిల్లా అధికారి ఉదయ్ భాస్కర్, జిల్లా టూరిజం శాఖ ఇన్చార్జ్ నరసయ్య, జిల్లా ఆర్టీసీ అధికారి మధుసూదన్, జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, జిల్లా రిజిస్టర్ కష్ణకుమారి, డిపిఆర్ఒ వేణుగోపాల్ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ తదితరులు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

బత్తలపల్లి : ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్న మండలంలోని వివిధ శాఖ అధికారులను పలువురు అభినందించారు. తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఒ డాక్టర్ లక్ష్మీనరసింహ, ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్‌ను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ చేతన్ చేతులు మీదుగా ఆవార్డును అందుకున్నారు. అదేవిధంగా బత్తలపల్లి ట్రాన్స్కో ఏఈ శివయ్య తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్పిడిసీఎల్ సీఎండి సంతోషిరావు చేతులు మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, నియోజకవర్గ కల్చరల్ వింగ్ ప్రసిడెంట్ యోగానంద ఆచారీ, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, అధికారులు. ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు అభినందించారు.

కొత్తచెరువు : పుట్టపర్తి డివిజన్ ఉత్తమ డివిఎంసి మెంబర్ గా కొత్తచెరువుకి చెందిన రామాంజనేయులు పుట్టపర్తిలో ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈయన డివిఎంసి మెంబర్ గా ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం చేసిన కృషికి గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. రామాంజనేయులకు అవార్డు రావటం పట్ల స్థానిక నాయకులు, అధికారులు అభినందించారు.

తాడిమర్రి : మండలంలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసు శాఖలకు చెందిన ఉద్యోగులు ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ ఎంపీడీవోగా రంగారావు , ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవోగా విజయ శేఖర్ నాయుడు, రవీంద్ర నాయక్, ఉత్తమ డిజిటల్ అసిస్టెంట్ ప్రవల్లిక, ఉత్తమ హెడ్ కానిస్టేబుల్‌గా చిత్రా ఓబులేసు తదితరులు మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అవార్డు గ్రహీతలను మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.

నల్లచెరువు : ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా కమ్మువారిపల్లికి చెందిన నరేంద్రరావు అవార్డు అందుకున్నారు. పుట్టపర్తిలో పీడీ విజయేంద్ర ప్రసాద్, ఏపీడీ రమేష్ బాబు చేతుల మీదుగా నరేంద్ర రావు ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా నరేంద్రరావును పలువురు అభినందించారు.

పుట్టపర్తి రూరల్: పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులు, పోలీస్ సిబ్బందికి ఉత్తమ సేవా పథకాలతో పాటు , ప్రశంస పత్రాలను రాష్ట్ర మంత్రి సవిత ,జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. శుక్రవారం స్థానిక పరేడ్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పోలీస్ డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో స్టాల్ ను ఏర్పాటు చేసి అందులో శక్తి యాప్,సైబర్ మోసాలు, ఫింగర్ ప్రింట్, నేర పరిశోధన వంటి పరికరాలను ఏర్పాటు వాటి గురించి తెలియజేశారు. పోలీస్ శాఖలో విధులలో విశిష్ట సేవలు ప్రతిభ కనపరిచిన అధికారులు ,పోలీస్ సిబ్బందికి ఉత్తమ సేవ మరియు ,సేవ పథకాలతో పాటు, ప్రశంస పత్రాలు అందజేశారు. పెరేడ్ కమాండర్ ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అద్భుతంగా పెరేడ్ నిర్వహించిన సాయుధ బలగాలు హెూంగార్డ్ ఎన్సిసి , విద్యార్థులు ,బ్యాండ్ మరియు సిబ్బందిని మంత్రి, కలెక్టర్, జిల్లా ఎస్పీ అభినందించారు.

గుడిబండ : మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎంపిక య్యారు. ఈయన మంత్రి ఎస్.సవిత, కలెక్టర్ టిఎస్.చేతన్ నుంచి అవార్డు అందుకున్నారు. ఈయన మండలంలో మూడేళ్లుగా ఏవోగా పని చేస్తూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారిని చైతన్య పరుస్తూ అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారు. అవార్డు గ్రహీత వీరనరేష్‌ను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు అభినందించారు.

పెనుకొండ టౌన్ : పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఈ.రేణుకాదేవి మంత్రి సవిత, కలెక్టర్ టిఎస్.చేతన్, ఎస్పీ వి.రత్న నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆమెను పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందించారు.

ఉత్తమ అధికారులుగా రెవిన్యూ అధికారులు

రొద్దం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పని చేసే నలుగురు ఉద్యోగులు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. తహశీల్దార్ ఉదయ్ శంకరాజ్, ఆర్ఐ లక్ష్మిదేవి, తురకలాపట్నం విఆర్ఒ అనిల్‌కుమార్, విఆర్ఎ క్రిష్టప్ప పెనుకొండ సబ్ కలెక్టర్ నుంచి ఉత్తమ అవార్డులు అందుకున్నారు. వారికి తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

గుడిబండ : పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీధర్ సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ నుంచి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈయన పెనుకొండ, గుడిబండ మండలాల్లో ప్రజలకు విశేషసేవలు అందించారు.

అగళి : ఎంఇఒ-2 జిసిఎస్ నాయుడు, విఆర్ఎ మంజునాథ్, హళ్లికెర పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ ఉత్తమ అవార్డు అందుకున్నారు.

లేపాక్షి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలం ఏఈ వెంకటేశ్వర్లు తిరుపతిలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఐదు జిల్లాల్లో లేపాక్షి మండలం మొదటి స్థానంలో నిలిచినందుకు సిబ్బందిని ప్రజలు అభినందించారు. అలాగే తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపల్ నీలిమ ఉత్తమ అవార్డులు అందుకున్నారు. మార్గదర్శి పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఇఒలు నాగరాజునాయక్, కుళ్లాయప్ప అభినందనలు తెలిపారు.



పెనుకొండ హెచ్‌కానిస్టేబుల్ రేణుకాదేవికి అవార్డు అందజేస్తున్న మంత్రి



ప్రశంసాపత్రం అందుకుంటున్న రొద్దం తహశీల్దార్ ఉదయ్‌శంకర్‌రాజ్



మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అగళి అధికారి

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - పరిగి

మండల కేంద్రంలోని తిరుమల నగర్ లో నివాసముంటున్న వడ్డెర సునీల్(23) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు.. విట్టాపల్లికి చెందిన ఓ వివాహితతో సునీల్ తరచూ ఫోన్ సంభాషణలు చేస్తుండటంతో మహిళ భర్త గ్రామానికి చెందిన ఇద్దరితో కలసి సునిల్ ఇంటి వద్దకు వెళ్లి సునీల్ తండ్రి నారాయణప్పకు విషయాన్ని తెలిపారు. దీంతో నారాయణప్ప కుమారుడు సునీల్‌ను దండించాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం తనకు పనిఉందని ఇంటి నుంచి వెళ్లి షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారమిచ్చారు. దీంతో ఎస్ఐ రంగడు యాదవ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఎస్ఐ వెల్లడించారు.

వివాదాస్పదంగా మారిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించాల్సిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని పలగలపల్లి ప్రాథమిక పాఠశాలలో వివాదానికి దారితీశాయి. జాతీయ మహానుభావుల చిత్రాలకు బదులుగా మృతి చెందిన టిడిపి నాయకుడి తండ్రి ఫోటో ప్రదర్శించడం స్థానికుల్లో తీవ్ర విమర్శలకు దారి తీసింది. స్వాతంత్ర్య యోధుల త్యాగాలను విస్మరించడం, పాఠశాలను వ్యక్తిగత ప్రచార వేదికగా మార్చడాన్ని పలువురు విమర్శించారు. ఈ ఘటనపై ఎంఇఒ -1 హనుమంతరెడ్డి వివరణ కోరగా, పాఠశాలకు భూమి దానం చేసినందున ఎస్ఎంసి కమిటీ వారు ఫోటో ఉంచి స్మరించుకున్నారని తెలిపారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.



పతాకావిష్కరణలో టిడిపి నాయకుడి తండ్రి ఫొటోను ఉంచిన దృశ్యం

స్వాతంత్ర్య దినోత్సవాన్ని విస్మరించిన స్టాక్ పాయింట్ అధికారులు

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

స్వాతంత్ర దినోత్సవాన్ని ఒక పండగలా ప్రతి ప్రభుత్వ కార్యాలయ వద్ద నిర్వహిస్తుండగా అందుకు విరుద్ధంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ బియ్యం గిడ్డంగి అధికారులు వ్యవహరించారు. అక్కడ కనీసం జెండా కూడా ఎగిరివేని సంఘటన చోటుచేసుకుంది. కదిరి హిందూపురం ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న బియ్యం గిడ్డంగి వద్ద జాతీయ జెండా కూడా రెపరెపలాడకపోవడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి - బుక్కపట్నం

బుక్కపట్నం ప్రాథమిక సహకార సంఘ సొసైటీ పరిధిలోని రైతులకు శుక్రవారం ప్రాథమిక సహకార సంఘ సొసైటీ అధ్యక్షులు చెన్నకష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వము మంజూరు చేసిన సబ్సిడీ యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతులకు 1600 రూపాయల విలువ చేసే యూరియా ప్యాకెట్ను సబ్సిడీతో 270 రూపాయలకే 50 కేజీల యూరియా ప్యాకెట్‌ను అందిస్తుందని తెలిపారు. రైతులు పాస్ బుక్ తీసుకొని సబ్సిడీ యూరియాను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జయరాం, మాజీ ఎంపీపీ బాలు, అక్కులప్ప, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



యూరియాను అందిస్తున్న చెన్నకృష్ణ

చేనేత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

వర్షాలతో మగ్గాలు, నిత్యావసర సరుకులు నీట మునిగిన 50 చేనేత కుటుంబాలకు ఎంపీ బి.కే పార్థసారథి, పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి బియ్యం పంపిణీ చేశారు. మగ్గంపై ఉన్న వార్పు, సప్పూరి జరీ, నిత్యావసర సరుకులు పూర్తిగా నీట మునిగాయని పూర్తిస్థాయిలో నష్టపోయామని బాధితులు ఎంపీ పార్థసారథి,పరిటాల శ్రీరామ్ ముందు వాపోయారు. ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం తాత్కాలిక భృతి కింద ఒక్కొక్కరికి 10 కేజీల చొప్పున బియ్యం అందజేశారు.



బాధితుడితో మాట్లాడుతున్న నాయకులు

ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు


ప్రజాశక్తి - కదిరి టౌన్

డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ జయంతి సందర్భంగా స్థానిక ఎస్ టి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో కదిరి ప్రాంతంలోని పది మండలాల ఉపాధ్యాయులు స్నేహపూర్వక క్రికెట్ నాలుగవ రోజు పోటీలు ఉత్సాహంగా సాగాయి. మొదటి మ్యాచ్లో అమడుగురు జట్టుపై నల్లమాడ జట్టు విజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా సాగిన రెండవ మ్యాచ్లో నల్లచెరువు జట్టుపై తనకల్లు జట్టు గెలుపొందింది. మూడవ మ్యాచ్లో ఓడిసి జట్టుపై కదిరి జట్టు విజయం సాధించింది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తాహెర్ వలి, వైఎస్ఆర్‌టిఎఫ్ గంగాధర్ రెడ్డి, పిడిఎస్ఇఎ లష్కర్ నాయక్, ఎస్‌టియు రామ్మోహన, ఆర్గనైజింగ్ కమిటీసభ్యులు కుంచెపు శ్రీనివాసులు , ఆజం , అశ్వర్థ, మనోహర్ , శంకర్ నారాయణ రెడ్డి, రమణ, మను, మహేంద్ర,యోగిలు తదితరులు పోటీల ఏర్పాట్లను చేశారు.

ఐసిడిఎస్ స్టాల్‌కు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన స్టాళ్లలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్‌కు మొదటి బహుమతి లభించింది. అదేవిధంగా రెండో బహుమతి అటవీశాఖ, మూడో బహుమతి పశు సంవర్ధక శాఖకు దక్కాయి. ఈ సందర్భంగా(ఐసిడిఎస్) మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాళ్లను బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత తదితరులు పరిశీలించారు. బాలికా సంరక్షణ, బాల్య వివాహాలు, తదితర వాటిపై ఏర్పాటుచేసిన తీరును ఆకట్టుకున్నాయి. పౌష్టికాహార విలువలు, తల్లిపాల విలువలు తదితర అంశాలపై ఏర్పాటుచేసిన ప్రదర్శనకు ఉంచిన తీరును మంత్రి ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి ప్రమీలకు మంత్రి చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా స్టాళ్ల ఏర్పాటుకు కృషిచేసిన ఐసిడిఎస్ సిబ్బంది, సిడిపివోలు, సూపర్‌వైజర్లకు పీడీ కృతజ్ఞతలుతెలిపారు.



అవార్డు అందుకుంటున్న ఐసిడిఎస్ పీడీ

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - కొత్తచెరువు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసిపి మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, పోతులకుంట ఎంపీటీసీ కృష్ణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పోతులకుంట గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ వింగ్ ప్రెసిడెంట్ కొండారెడ్డి, యూత్ వింగ్ ప్రెసిడెంట్ అజయ్ భార్గవ్ రెడ్డి, వైసిపి నాయకులు నారాయణరెడ్డి, సురేష్, సాయి, రామచంద్ర, హనుమంత్ రెడ్డి, రామిరెడ్డి, చిదంబ రెడ్డి, ఎంపీటీసీ రఫీ, ఓబిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణలో సిఐటియు నాయకులు

సిఐటియు ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

సిఐటియు ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. భగత్ సింగ్ ఆటో వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్ టి సి బస్టాండ్ ఎదురుగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పి శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐటియు కన్వీనర్ రాము, సిఐటియు పట్టణ కో కన్వీనర్ రామకష్ణ, భగత్ సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు హనుమంతు, రామంజి, బాబు రెడ్డి, సూరి, అంజి, గురు, కొట్నూర్ వలి, వినోద్ కుమార్, మేళాపురం గంగాధర, డి ఆదినారాయణ, నారాయణప్ప, కే బాబా, నిషాద్, హరీష్, మన్సూర్, డి రమేష్, ఎం నరసింహమూర్తి, నూర్, శివ, రామాంజనేయులు, చలివెందుల గంగాధర, ఊట్కూరు సంజీవ, సిద్దప్ప, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ ఈ టి రామ్మూర్తి గృహం పైన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - హిందూపురం

పట్టణంలోని భాష్యం ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్యశాల రక్త సేకరణ వాహనం ద్వారా రక్తాన్ని సేకరించారు. 20 మంది పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను తక్షణం కాపాడవచ్చని, లక్షలాది తలసీమియా వ్యాధితో చిన్నారులు చనిపోతున్నారని, వారిని కాపాడటం ప్రతి ఆరోగ్యవంతుల బాధ్యత అని ఉపాధ్యాయులు, సామాజిక సేవకుడు కల్లూరు ఉమర్ ఫరూఖ్ ఖాన్ అన్నారు. రక్తదానం పట్ల అపోహలు వీడాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి సమస్య ఉండదని చెప్పారు. రక్తదానంలో మరొకరి జీవితాన్ని కాపాడవచ్చన్నారు. అనంతరం రక్తదాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో అనిల్ కుమార్, జెడ్ఈవో రవివర్మ, ప్రిన్సిపల్ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుడ్డం కోనేరును అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - హిందూపురం

వినాయక చవితి సందర్భంగా హిందూపురం పట్టణంలో ఏర్పాటు చేసే భారీ వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే గుడ్డం కోనేరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికే గుడ్డం కోనేరు అభివృద్ధి కోసం అహుడా సంస్థ రూ.1.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సంబంధిత నిధులతో గుడ్డం కోనేరు అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే అహుడా చైర్మన్ వరుణ్ తో కలిసి శుక్రవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురంలో ప్రతియేటా పెద్ద ఎత్తున నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం గుడ్డం కోనేరును అత్యాధునికంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కోనేరు చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు విగ్రహాల నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రహరీ తదితర నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వినాయక విగ్రహాల ఊరేగింపు జరిగే గుడ్డం ప్రధాన రహదారిలో పెద్ద ఎత్తున లైటింగ్ సదుపాయాన్ని కూడా ఈ నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించిన బాలయ్య

హిందూపురంలో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ గదిని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన భవన సముదాయంలో కమాండ్ కంట్రోల్ గదిని ప్రారంభించి అందులోని విషయాలను డిఎస్ పి మహేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు తదితర వివరాలను స్క్రీన్ ద్వారా డీఎస్పీ ఎమ్మెల్యేకు వివరించారు. కమాండ్ కంట్రోల్ గది ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అదుపు చేసేందుకు ఎంతో వీలుగా ఉంటుందని డీఎస్పీ చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా పోలీస్ నిఘా పటిష్టం చేయడానికి తన సొంత నిధులు రూ. 6 లక్షలు అందిస్తానని అన్నారు. దీంతోపాటు గ్రీన్ కో కంపెనీ ద్వారా మరిన్ని సీసీ కెమెరాలు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు వివిధ స్టేషన్ల సిఐలు రాజగోపాల నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం



ఆర్టీసీ బస్‌ను నడుపుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఎంపీ పార్థసారథి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ మేరకు వారు శుక్రవారం ధర్మవరం ఆర్ టీ సి బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. తరువాత మహిళలతో బస్సులో ప్రయాణించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మహిళలకు ఫ్రీటికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

బస్సు నడిపిన బాలయ్య


హిందూపురం : కూటమి ప్రభుత్వ హామీల్లో భాగంగా శుక్రవారం ఉచిత బస్సు ప్రయాణం స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించింది. హిందూపురంలో స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జెండా ఊపి స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఎమ్మెల్యేకు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్టీసీ డిఎం శ్రీకాంత్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా బస్సును నడిపి మహిళల్లో ఉత్సాహం నింపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కింద ప్రభుత్వం నిర్దేశించిన జీరో టికెట్లను మహిళలకు అందించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి చౌడేశ్వరి కాలనీలో ఉన్న తన నివాసం వరకు ఎమ్మెల్యే బస్సు నడుపుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు, మహిళలు ది జై బాలయ్య, జై జై బాలయ్య అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా స్త్రీశక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్థికంగా భారమైనప్పటికీ మహిళల కోసం బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి నుండి అనంతరం వెళ్తున్న రాజీ అనే మహిళ ప్రయాణికురాలకు ఫ్రీ టికెట్ అందజేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్, జనసేన నాయకులు మంచి శివశంకర్, టిడిపి నాయకులు పివి పవన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్, దిల్షాద్‌దున్నీసా బహుద్దిన్, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను, మార్కెట్ యాడ్ ఛైర్మన్‌తో పాటు అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర టౌన్ : 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని అమరాపురం బస్టాండ్‌లో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మరొక హామీని నెరవేర్చిందన్నారు. మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఐదు రకాల బస్సు సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ రాజా, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జెండా ఊపి ఫ్రీబస్సును ప్రారంభిస్తున్న ఎంపీ పార్థసారథి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్



జెండా ఊపి ఫ్రీబస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తదితరులు

ప్రజాశక్తి
www.prajasakti.com



పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ



మదరసాలో జెండా ఆవిష్కరణలో కదిరి ఎమ్మెల్యే కందికుంట



జాతీయ జెండాలతో ధర్మవరం ఆర్డీవో, తదితరులు

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - హిందూపురం

79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం హిందూపురం పట్టణంతో పాటు రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని ఎంజీఎం మైదానంలో జరిగిన వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. దీనికన్నా ముందు శాంతికి చిహ్నమైన కపోతాలను ఎగరవేశారు, అదేవిధంగా ఎన్ సి సి విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల వేషాధారణలతో వచ్చిన వివిధ పాఠశాల విద్యార్థులను బాలకృష్ణ అభినందించి, వారితో కలిసి ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. అనంతరం ఎంఈఓ తో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు బాలకృష్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, పాంచజన్య పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి పంద్రాగస్టు విశిష్టతను వివరించారు. కోర్టు సముదాయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అదనపు న్యాయమూర్తి కం పల్లె శైలజ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య, చిత్తూరు డి ఎల్ ఎస్ ఏ భారతి, ఆయా న్యాయస్థానాల సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వెంకటేశు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మెడికల్ సూపరింటెండెంట్ అన్నపూర్ణ, పాంచజన్య బ్రిలియంట్ హైస్కూల్లో శ్రీనివాసులు, డి.ఎస్.పి కార్యాలయ ఆవరణంలో డి.ఎస్.పి మహేష్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ రత్నమ్మ, ఎస్ డి జి ఎస్ కళాశాల ఆవరణంలో బైసాని రాంప్రసాద్, బాలయేసు కళాశాలలో బలరామిరెడ్డి, బాలాజీ కళాశాలలో ప్రిన్సిపల్ వీరభద్రప్ప, అల్ ఆమిన్ పాఠశాలలో రియాజ్, వేణు విద్యావిహార్ లో వేణుగోపాల్, దీప్తి పాఠశాలలో అబ్రహం కుట్టి అంకుల్, అదేవిధంగా పట్టణంలో వివిధ మసీదుల్లో, చర్చిల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేసి స్వతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఉద్యోగులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్ఐ కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి సాదిక్ భాషా, ఎంఈఓ గోపాల్ నాయక్, విద్యా కమిటీ చైర్మన్ పుష్పవతి రమణ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలు, కళాశాలు, పార్టీ కార్యాలయాల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరిగి తహసీల్దార్ కార్యాలయంలో హసీనాసుల్తానా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సవిత ప్రభాకర్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓలు లక్ష్మీదేవి, శేషాచలం, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓ మోహన్ రెడ్డి, కొడిగేనహళ్లి ఏపీ ఆర్ఎస్ ఎక్సలెన్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ మశ్యరాజ్,జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆయా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. ఏం లింగన్న విద్యాసంస్థలలో సంస్థ అధ్యక్షుడు కేటి శ్రీధర్, అమర్ విద్యా మందిర్ లో రిటైర్డ్ ఉపాధ్యాయుడు అమానుల్లా, విశ్వ దీప్తి పాఠశాలలో నరేష్ రెడ్డి రవికుమార్, పద్మ సాయి పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీధర్, టిడిపి కార్యాలయంలో మండల నాయకులు జెండా ఆవిష్కరించారు.

కదిరి టౌన్ : కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎం. ఎస్. కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కాగా చిన్నారులు ఇండియన్ ఆర్మీ, భారతమాత వేషధారణలో రావడం ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది , తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాలాంజనేయులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాధా నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సతీష్ బాబు, వెలుగు కార్యాలయంలో ఏపిఎం నారాయణమ్మ, డీఈఓ కార్యాలయంలో డీఈవో కిష్టప్ప, పోలీస్ స్టేషన్లో సిఐ మారుతి శంకర్, విద్యుత్తు కార్యాలయంలో ఏఈ వెంకటేష్ నాయక్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జ్యోతిర్లత జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గాండ్లపెంట : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ బాబురావు, ఎంపిపి సోమశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి ఎస్ఐ రవికుఆమర్, ఎఓ షాదాబ్ తదితరులు ఆయా కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించారు. సొసైటీ కార్యాలయంలో సింగల్ విండో అధ్యక్షుడు పాల్యం రామానుజన్ రెడ్డిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి ప్రసాద్ పామిడి ముంతాజ్ అలీ జెండా ఎగురవేశారు.

తలుపుల : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ముదిగుబ్బ : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపిపి ఆది, సిఐ శివరాముడు తదితరులు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. పదోతరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎంపిపి ఆది బహుమతులు అందజేశారు. జెడ్పీహెచ్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి మనోహర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ముదిగుబ్బ తహశీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ



రొద్దంలో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేస్తున్న నాయకులు

నల్లమాడ : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తాడిమర్రి : మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రిన్సిపల్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

అమడగూరు : మండల వ్యాప్తంగా శుక్రవారం నాడు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామనాథ్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీఓ రాజశేఖర్, పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులు, జూనియర్ కళాశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నరసింహులు,సొసైటి ఆఫీస్ లో చైర్ పర్సన్ కమ్మల నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ధర్మవరం రూరల్ : పట్టణంలోని సాధన పాఠశాల లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ సీతాపతి రావు ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగార్జున, రిటైర్డ్‌హెడ్మాస్టర్ హనుమంతరావు, రిటైర్డ్ ఇంగ్లీష్ అధ్యాపకులు హనుమంతరెడ్డి, భువనేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ప్రాథమిక వ్యవసాయ సహాయ పరపతి సంఘం యందు అధ్యక్షులు కుండా వెంకటరమణ, మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జమానుల్లా ఖాన్, పిహెచ్‌సిలో వైద్యాధికారిని అలేఖ్య. జిల్లా ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి. కస్తూరిబా పాఠశాల యందు ఎస్.ఓ శిరీష. మండల వ్యవసాయ కేంద్రం యందు ఏ ఈ ఓ. మోడల్ స్కూల్ యందు ప్రిన్సిపల్ ఓబులేష్. సచివాలయం ఒకటి యందు సర్పంచి పంచరత్నమ్మ జెండా ఎగుర వేశారు.

ధర్మవరం రూరల్ : ప్రజా సమస్యలు పరిష్కరించడమే రెవెన్యూ అధికారుల ప్రధాన ధ్యేయమని ఆర్డీవో మహేష్ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నడుమ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత గాంధీ జి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ పరిధిలో విధులలో విశేష ప్రతిభ కనబరిచిన 34 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను ఆర్డిఓ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల తహశీల్దార్లు, ఏవో ఖతి జూన్ కుప్రా, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: త్యాగధనుల స్ఫూర్తిని నిత్యం మననం చేసుకుంటూ వారి ఆదర్శాలను పాటించడమే జాతీయతాభావానికి సోపానమని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పిలుపునిచ్చారు. మంగళవారం 79 వ స్వాతంత్ర్యవేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కోర్టు ప్రాంగణంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. ఈన్యాయవాదులు పాటించాల్సిన గురుతర భాధ్యతను గుర్తుచేశారు . అంతకు మునుపు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో న్యాయవాదులు రహమాన్ నిదిమామిడి శ్రీనివాసులు రాజేంద్రప్రసాద్ రెడ్డి లెక్కల యదుభూషన్ పూజారి ప్రసాద్ లెక్కల కృష్ణప్రసాద్ బి.కృష్ణమూర్తి భారతి చల్లా శేఖర్ ఇందిర జానకంపల్లి శ్రీనివాసులు మౌనిక నారాయణ. కోర్టు సూపరింటెంట్ జ్యోతి, సిబ్బంది భారతి మంజునాథ్ అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పట్టణం దారుల్-ఉలుమ్ మదరసలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

పెనుకొండ : ఎందరో మహానుభావుల ప్రాణత్యాగం ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని మంత్రి ఎస్.సవిత తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు కేశవయ్య, శ్రీనివాసులు, సింగిల్‌విండో అధ్యక్షులు పోతిరెడ్డి, మండల, పట్టణ పార్టీ కన్వీనర్లు ఈశ్వరప్రసాద్, శ్రీరాములుయాదవ్, షౌకత్, త్రివేంద్రనాయుడు, సోమశేఖర్, బాబుల్‌రెడ్డి, కృష్ణమూర్తి, జనసేన నాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నర్సింగప్ప, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఛైర్మన్ ఉమర్ ఫరూక్ జాతీయ జెండా ఆవిష్కరింపజేశారు. తహశీల్దార్, ఎంపిడిఓ, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, తదితర కార్యాలయాల్లో ఆయా శాఖల అధిపతులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపల్స్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ నాయకుల చిత్రపటా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రగతి బ్రిలియంట్స్ పాఠశాలలలో కరస్పాండెంట్ శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలోని చంద్రగిరి ప్రాథమిక పాఠశాలకు ఇస్లాపు రం సింగిల్‌విండో అధ్యక్షుడు పోతిరెడ్డి వాటర్ ఫిల్టర్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి బీరువా అందజేశారు. అనంతరం వారిని ఉపాధ్యాయులు శాలువాలు, పూలమాలతో సత్కరిం చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాబయ్య, ఉపాధ్యాయులు లాల్‌పీరా, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు. కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్, జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి మసాలా బుజ్జప్ప, జూనియర్ అడిషినల్ సివిల్ జడ్జ్ కె.రాఖేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ న్యాయవాది బి.అబూబకర్, భారతీయ ఎయిర్ పోర్స్‌లో భాద్యతలు నిర్వహించి అనంతరం న్యాయవాది న్యాయసేవలు అందించిన సీనియర్ న్యాయవాది, మాజీ ఆర్మీ జవాన్ సి.వెంకటరమణప్ప, డాక్టర్ పి.సూర్యనారాయణలను పెనుకొండ న్యాయవాదుల సంఘం నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఎజిపి భాస్కరరెడ్డి, బార్ అధ్యక్షులు మదనమోహన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు డివి.శివారెడ్డి, టి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.శ్రీకాంత్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులు, జి.దయానందరెడ్డి, ఎండి.ఆసిఫ్, సి.నరేంద్రరెడ్డి, దర్మేంద్రరెడ్డి, న్యాయవాదసహకుల సంఘం అధ్యక్షులు బలూల్ భాషా మరియు కోర్టుపోలీసు వారు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మడకశిర టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాలు, ఎంజెపి గురుకుల పాఠశాల, బాలికోన్నత పాఠశాల, తన క్యాంపు కార్యాలయాల్లో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా భారతం అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, నగర పంచాయతీ ఛైర్మన్ నరసింహ రాజు, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒకేషనల్ కళాశాల, గుండుమల కెజిబివిలో ఎమ్మెల్యే రాజు పతాకావిష్కరణ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు మెళవాయి గోవిందరెడ్డిని సన్మానించారు. మున్సిపల్ కార్యాలయంలో విశిష్ట సేవలు కనబరిచిన మున్సిపల్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల ప్రాంగణంలో క్రీడా పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. తాలూకా పెన్షనర్ల సంఘం కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పెన్షనర్ల అసోసియేషన్ ఫౌండర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అబ్రహం అసోసియేషన్‌కు రూ. 10వేలు, సత్యనారాయణాచారి రూ. 10వేలు విరాళం ఇచ్చారు. అబ్రహం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్ గణపతి, ఫక్రుద్దీన్, నరసింహ, గౌరవాధ్యక్షులు శాంత వీరప్ప, ప్రభాకర్, నాగరాజు, సారప్ప, పైలప్ప,తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : మండలంలోని మద్దనకుంట జడ్పీ హైస్కూల్‌లో ప్రతిభావంతులైన విద్యార్థులకు స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లయ్య, అసిస్టెంట్ మేనేజర్ మల్లికార్జున అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్‌షిప్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహమూర్తి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షబ్బీర్, తులసినాయక్, దివాకర్, ఎస్‌ఎంసి ఛైర్మన్ వీరముద్దప్ప పాల్గొన్నారు.

గోరంట్ల : పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ జడ్పీ పాఠశాలలో స్కూల్ కమిటీ ఛైర్మన్ ఆయిషా అజ్మతుల్లా ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు. జడ్పిటిసి డిసి అశోక్, గట్టా మంజు స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఓ వెంకటలక్ష్మి, ఎస్ఐ రమేష్ బాబు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ మారుతి, డిప్యూటీ తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎంఇఓ ఆంజనేయులు నాయక్,, ఏవో విజయభారతి, ఏఈ పరమేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్ వెంకటేష్, టౌన్ కన్వీనర్ వడ్డే సురేష్, మేజర్ పంచాయతీ సర్పంచి గంగాదేవి, నరసింహామూర్తి, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, నాయకులు పాల్గొన్నారు.

గుడిబండ : స్థానిక తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ, వ్యవసాయ శాఖల కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి, బ్యాంకులు, వెలుగు, కెజిబివి, ప్రభుత్వ జూనియర్, ఎంజెపి గురుకుల కళాశాలలు, గ్రామ సచివాలయాలు, ప్రయివేట్ పాఠశాలలు, రవీంద్ర భారతి, వర్షా సైనిక్ స్కూల్, తదితర ప్రాంతాల్లో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. సహకార సంఘం కార్యాలయంలో సింగిల్‌విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప జాతీయజెండాను ఆవిష్కరించారు. జడ్పీ హైస్కూల్, ఎంజెపి గురుకుల కళాశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ కేశవరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్‌రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజునాయక్, ఎస్ఐ రాజకుళ్లాయప్ప, న్యాయ వాది శివకుమార్, నిరంజన్, ప్రకాష్, సహకార సంఘం సిబ్బంది, ఎంజెపి కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రొద్దం : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, స్వచ్ఛంధ సంస్థలు, బ్యాంకులు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. తహశీల్దార్, ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్‌లో ఆయా అధికారులు జాతీయజెండాను ఎగురవేశారు. టిడిపి కార్యాలయం, సొసైటీ, ప్రభుత్వ హైస్కూల్‌లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గోరంట్ల : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మారుతి, ఎంపిడిఓ కార్యాలయంలో నరేంద్ర కుమార్, పోలీస్ స్టేషన్‌లో సిఐ శేఖర్, ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఎగురవేశారు. బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ వరకూ గాంధీ, నెహ్రూ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రమీల, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : మండలంలోని నీలకంఠాపురం జడ్పీ హైస్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి ఆర్.మణికంఠకు రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు రామాంజనమ్మ, ప్రసాద్, ఎస్‌ఎంసి కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. నియోజకవర్గ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సభ్యులు వై.ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, శాంత, వీరప్ప, నాగరాజు, నరసింహమూర్తి, బాషా, తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచారు

గుడిబండ : మండలంలోని కెఎన్.పల్లి గ్రామ జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు చేత పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గ్రామస్తులతో సంతకాలు సేకరించినందుకు మండల స్థాయిలో ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రం ల్యాప్‌టాప్, బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుగోపాలాచారి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,యశ్వంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : వి కాన్సెప్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరచగా వారికి నగదు బహుమతులు అందజేశారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మాలతి ప్రవల్లికకు రూ. 6వేలు, ఉషాకు రూ. 5వేలు, జననీకి రూ. 2వేలు అందజేశారు. కార్యక్రమంలో వి కాన్సెప్ట్ అకాడమీ డైరెక్టర్లు గోవిందు, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగళి : మండల వ్యాప్తంగా 6 జడ్పీ హైస్కూళ్లు, 14 ఎంపిపి స్కూల్స్, మొడల్ స్కూల్, కెజిబివి, కేజీ గుప్తా కాలేజ్, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంచిపెట్టారు. కేజీ గుప్తా కళాశాలలో ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



హరీష్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రొద్దంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మడకశిర తహశీల్దార్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు